క్లుప్తంగా

నలుగురు వలంటీర్ల రాజీనామా



యర్రంవారిపాలెంలో రాజీనామా పత్రాలతో వలంటీర్లు, నాయకులు

కారంచేడు: వైఎస్సార్ సీపీ గెలుపు కోసం మళ్లీ మా నాయకుడు జగనన్నను సీఎంగా చూడాలనే ఆశతోనే వలంటీర్ల సేవలకు రాజీనామా చేస్తున్నామని మండలంలోని యర్రంవారిపాలెం గ్రామానికి చెందిన వలంటీర్లు స్వస్తం చేశారు. శనివారం గ్రామంలో నలుగురు వలంటీర్లు తమ రాజీనామాలను గ్రామ కార్యదర్శికి సమర్పించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, సొసైటీ అధ్యక్షుడు యర్రం లక్ష్మారెడ్డి, ఈపూరి శ్రీనివాసరెడ్డి, భవనం వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడికి పరామర్శ



ఖాదర్‌బాబును పరామర్శించి ధైర్యం చెప్తున్న అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి

బల్లికురవ: రోడ్‌షోలో గాయపడిన బల్లికురవకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు షేక్ ఖాదర్‌బాబును అద్దంకి వైఎస్సార్ సీపీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి శనివారం పరామర్శించారు. రాజ్యసభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, శుక్రవారం రాత్రి కొమ్మాలపాడు నుంచి సంతమాగులూరు వరకు రోడ్ షో చేపట్టగా రోడ్ షోలో బైకుపై వెళ్తున్న ఖాదర్‌బాబు జన సందోహంలో కిందపడి గాయాల పాలయ్యాడు. స్థానికులు హుటా హుటిన స్థానికులు నరసరావుపేటలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకుని శనివారం ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న హనిమిరెడ్డి వెంటనే ఖాదర్‌బాబు ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. అంతకు ముందు బల్లికురవలో పెంట్యాల వెంకటేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతుండటంతో పరామర్శించారు. ఈయన వెంట మండల కన్వీనర్ ముద్దపాటి శంకర్ స్థానిక నేతలు షేక్ శ్రీనువలి, పావులూరి చందు, చల్లగుండ్ల కోటి స్వామి, కుంచపు రాఘవరావు, పెంట్యాల కాంతారావు, ప్రత్తిపాటి కిరణ్‌కుమార్, మాదాల శివన్నారాయణ, మద్దినేని అశోక్ తదితరులు ఉన్నారు.

దళితులను దూషించిన టీడీపీ ఓటమి ఖాయం



పాదర్తి ప్రకాష్

చినగంజాం: దళితుడు గంజాయి తాగే కొడుకులు అంటూ అతి నీచమైన పదజాలంతో టీడీపీ ప్రత్తిపాడు అసెంబ్లీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు దూషించడం దళిత జాతికి అవమానకరమైన విషయం అని మండల వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అంటూ హేళనగా మాట్లాడారన్నారు. అదే విధంగా టీడీపీలో పలువురు నాయకులు దళితుల పట్ల పలుమార్లు అనుచిత వ్యాఖ్యలు చేసి దళితులను తీవ్రంగా దూషణ చేశారని అటువంటి దళిత ద్వేష పార్టీకి ఏ ముఖం పెట్టుకొని సదరు పార్టీ అభ్యర్థులను గెలిపిస్తామని ఆయన పేర్కొన్నారు. పెదనందిపాడు మండలం ఉప్పలపాడు గ్రామంలో ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన దళిత యువకులనుద్దేశించి మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితులకు పెద్దపీట వేసి ఆదరించడమే కాకుండా వారికి చట్టసభల్లో మంచి గౌరవాన్ని కల్పిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డిని రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆయనను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దళితులపై దౌర్జన్యకాండ చేస్తున్న దెందులూరు టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్‌కు తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

- ఆత్మీయ సమావేశంలో చీరాల అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్



ఈపురుపాలెం గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్

చీరాల టౌన్: నియోజకవర్గంతో పాటుగా రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాల్లోని ప్రజల సంక్షేమంతో పాటుగా అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిచ్చిన సీఎం జగనన్నకు అందరం తోడుగా ఉండాల్సిన సమయం వచ్చిందని వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ సూచించారు. శనివారం మండలంలోని మండలంలోని ఈపురుపాలెం గ్రామంలో ఆయన పర్యటించారు. అనంతరం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో కరణం వెంకటేష్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ప్రణాళికాబద్ధంగా పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఈఎన్నికల్లో ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి సీఎంగా జగనన్నను, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ సూచించారు. నేతన్న నేస్తం ద్వారా ప్రతి చేనేత కార్మికుడికి ఏడాదికి రూ.24 వేలు అందించి ఆర్థిక సుస్థిరత, సొంత మగ్గాల ఏర్పాటుకు, వృత్తి నైపుణ్యాలను పెంచేందుకు కృషి చేశారన్నారు. చీరాల నియోజకవర్గంతో పాటుగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటుగా ప్రజల సంక్షేమానికి బహుత్తర పథకాలు అందించిన సీఎం జగనన్న మళ్లీ సీఎం అయితేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. గడిచిన ఐదేళ్లలో చీరాల అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డామన్నారు. గొప్ప పథకాలు అందించి ప్రజల జీవన ప్రమాణాలు మార్చిన సీఎం జగనన్నకు అందరం అండగా నిలవాల్సిన సమయం వచ్చిందన్నారు. అంతకుముందు అభయాంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వెంకటేష్ పాల్గొన్నారు. దేవస్థానం అర్చకులు ప్రత్యేక పూజల అనంతరం ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పార్టీ నాయకులు బిట్రా శ్రీనివాసరావు, పాలపర్తి నాగేశ్వరరావు, దామర్ల శ్రీకృష్ణ, జీ సుధాకర్, డి.కుమార్‌బాబు, మేడా వెంకటరావు, మండిపూడి నాగేశ్వరరావు, వింజమూరి శ్రీనివాసరావు, చందు, రమేష్, తదితరులు ఉన్నారు.

వెంకటేష్‌కు మద్దతు తెలిపిన వలంటీర్లు..

రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిచ్చిన సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు సైనికులై పనిచేస్తామని వాడరేవుకు చెందిన వలంటీర్లు పేర్కొన్నారు. వలంటీర్లు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనకూడదనే ఆదేశాలతో వాడరేవు గ్రామంలోని సచివాలయం-1లో 12 మంది, సచివాలయం-2లో 7 మంది వలంటీర్లు శనివారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఐదేళ్లపాటు సీఎం పథకాలు ప్రతి ఒక్కరికి అందించిన వలంటీర్లను ఎన్నికల ప్రచారాలు, ఇతర కార్యక్రమాల్లో పాల్గొనకూడదనే ఆదేశాలివ్వడంతో స్వచ్ఛందంగా తాము వలంటీర్లుగా వైదొలుగుతున్నామన్నారు. ఇకపై సార్వత్రిక పోరులో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ తరఫున ప్రచారం చేయడంతో పాటుగా చీరాల్లో గెలుపునకు కృషిచేస్తామన్నారు. తమ రాజీనామా పత్రాలను సచివాలయం కార్యదర్శులకు అందించారు. రాజీనామా చేసిన వారిలో వాడరేవు గ్రామానికి చెందిన 19 మంది గ్రామ వలంటీర్లు ఉన్నారు.

72 మంది వలంటీర్లు రాజీనామా

చీరాల: చీరాల ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్ గెలుపుతో పాటుగా జనరంజక పాలన అందించిన సీఎం జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించేందుకు తామంతా సిద్ధమేనని పలువురు వలంటీర్లు అన్నారు. వైఎస్సార్ సీపీ బలోపేతం చేసి గ్రామ, వార్డు స్థాయిలో పాటుగా సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు తమ వలంటీర్ పదవులకు రాజీనామా చేశారు. శనివారం చీరాల మున్సిపాలిటీలోని 13, 32, 10, 11, 14, 3 వార్డులో పనిచేస్తున్న వార్డు వలంటీర్లు 72 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా తమ పదవులకు రాజీనామా చేశారు. మునిసిపాలిటీ 4,12,27వ వార్డులో 32మంది వలంటీర్లు రాజీనామా చేసి వెంకటేష్ గారికి వారు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అనంతరం వెంకటేష్‌ను రామకృష్ణాపురంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో 10 వార్డు కౌన్సిలర్ గోలి స్వాతి, జి.ఎబినేజర్, పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.



వాడరేవులో సెక్రటరీకి రాజీనామా పత్రాలు అందిస్తున్న వలంటీర్లు



రాజీనామా చేసిన వార్డు వలంటీర్లతో అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

ప్రతి ఓటు ఫ్యాన్‌కు వేసేలా కృషిచేయాలి



కారంచేడు నాయకులతో అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

- కార్యకర్తలతో పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

కారంచేడు: ఈఎన్నికల్లో ప్రతి ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషిచేయాలని పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ పేర్కొన్నారు. నివారం ఆయన మండలంలోని తిమిడెదపాడు, ఆదిపూడి గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గడిచిన ఐదేళ్ల ప్రభుత్వ పాలనలో మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేద ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు అందించిన అనేక రకాల సంక్షేమ పథకాలే రేపు జరగబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపుకు దోహదపడతాయన్నారు. జగనన్న సంక్షేమ, అభివృద్ధి పాలన మళ్లీ కావాలంటే మనమందరం ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. గ్రామాల్లో ఎవరూ ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దన్నారు. మంచి చేసే ప్రభుత్వాన్ని మాత్రమే మనం ఎన్నుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, మండల పార్టీ కన్వీనర్ దండా చౌదరిబాబు, కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్‌అహ్మద్, కారుమూడి సుబ్బారెడ్డి, ఎస్సీ నాయకులు బడుగు కృపారావు, శిఖా శేషారావు, బడుగు కుటుంబరావు, రెండు గ్రామాలకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా మేనిఫెస్టోతోనే అభివృద్ధి సాధ్యం



పర్చూరులో ఓటర్లను అభ్యర్థిస్తున్న బాలాజీ సతీమణి హరిత, కుమార్తెలు



మార్టూరు బీసీ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న యడం లక్ష్మీ, శివరాం ప్రసాద్

- ప్రచారంలో దూసుకుపోతున్న యడం బాలాజీ కుటుంబ సభ్యులు
- పాల్గొన్న బాలాజీ సతీమణి హరిత, కుమార్తెలు, సోదరి లక్ష్మి

మార్టూరు: ప్రజా ప్రయోజనాలకు అద్దంపట్టే మేనిఫెస్టోను అమలు పరచగల వైఎస్సార్ సీపీకే ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పర్చూరు అభ్యర్థి యడం బాలాజీ సోదరి యడం లక్ష్మి పిలుపునిచ్చారు. మార్టూరులోని బీసీ కాలనీ యాదవుల బజారులో శనివారం మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరాంప్రసాద్‌తో కలిసి ఆమె ఎన్నికల ప్రచారంలో స్థానికులతో మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం 99 శాతం హామీలను అమలు పరచిన మేనిఫెస్టోకు అదనపు హంగులు కల్పిస్తూ సీఎం జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టో కరపత్రాలను ఇరువురు నాయకులు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన పార్టీ కావాలా? ఇచ్చిన హామీలతో కూడిన మేనిఫెస్టోను కనిపించకుండా చేసే పార్టీ కావాలా? ప్రజలు వివచక్షణతో ఆలోచించి ఓటు వేయాలని లక్ష్మి కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భుక్యా శాంతిబాయి, మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, అడకా గంగయ్య, గడ్డం మస్తాన్ వలి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, సులేమాన్, గన్నెపూడి రవిచంద్, అట్లూరి వెంకయ్య, బండి ఎలీషా బాబు, ఏడుకొండలు, చిమ్మిరిబండ శ్రీను, కొమెర సుబ్బయ్య, బండి రామయ్య, కొండ మస్తాన్, రషీద్, మోషే నాయక్, గొట్టిపాటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మేము సైతనం అంటున్న బాలాజీ కుమార్తెలు..

పర్చూరు (చినగంజాం): ఎన్నికల్లో పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి బాలాజీని గెలిపించాలని బాలాజీ సతీమణి యడం హరిత కోరారు. శనివారం రాత్రి ఆమె పర్చూరులోని ఒకటి, రెండు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆమెకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రచారం ఆమెతో పాటు వారి కుమార్తెలు హిమశ్రీనిత్య, హన్సిక శ్రీనిధిలు వెంట ఉండి ఓటర్లను అభ్యర్థించారు. వచ్చే నెల 13వ తేదీ నిర్వహించనున్న ఎన్నికల్లో పర్చూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా యడం బాలాజీకి, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌లకు సీలింగ్ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు తులసి నాగమణి, ఒగ్గిశెట్టి ప్రసాద్, గాదె సురేష్, గాజుల రమేష్, ఒట్టెం విజయ, షేక్ అహ్మద్ బాష, షేక్ కాలేష, షేక్ బాజీ, షేక్ అహ్మద్ అలీ, షేక్ మహబూ సుభాని, షేక్ కరిముల్లా, ఆకుల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న చెప్పాడంటే చేస్తాడు

- వైదనలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి
- బ్రహ్మారథం పట్టిన గ్రామస్తులు



వైదనలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి

బల్లికురవ: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపై రాష్ట్రంలోని ప్రజలందరికీ అపారమైన నమ్మకం ఉందని చెప్పాడంటే తూచా తప్పకుండా అమలు చేస్తాడని ఆపార్టీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని వైదన గ్రామం, ఎస్సీ, బీసీ, ఎస్టీ కాలనీల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అలవికాని మోసపుహామీలతో గద్దెను ఎక్కాలని చూస్తున్నారని, జగనన్న అమలు సాధ్యమైన వాటినే మేనిఫెస్టోలో ప్రకటించారని చెప్పారు. డ్రైవర్లకు ఐడీ కార్డులతో పాటు పదిలక్షల ప్రమాద బీమా, మహిళలకు వైఎస్సార్ చేయూత, సున్నా వడ్డీ, కాపునేస్తం, బీసీ నేస్తం, అమ్మఒడి సొమ్ముల పెంపుదలతోపాటు రైతు భరోసా సాయాన్ని కూడా పెంచారని పథకాలన్ని ప్రజలకు ఎంతో దోహదపడతాయని వివరించారు. సంక్షేమ పథకాలన్ని కుల, మత పార్టీలకు అతీతంగా తిరిగి ప్రతి పేదవాడికి అందాలంటే జగనన్నను రెండోసారి సీఎం చేసుకోవాల్సిందేనన్నారు. సిద్ధం సభలు, మేమంతా సిద్ధం రోడ్ షోకు రాష్ట్రంలో జనం పోటెత్తుతుండటంతో చంద్రబాబుకు పవన్‌కళ్యాణ్‌కు మతి భ్రమించి ఎల్లో మీడియాతో జతకట్టి అవాకులు, చవాకులు పేలుతున్నారని, ఇదంతా ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో అద్దంకి అసెంబ్లీ అభ్యర్థిగా తనకు బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు రెండు సార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్‌నొక్కి ఆశీర్వదించాలని హనిమిరెడ్డి కోరారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ సురేష్, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ ముద్దపాటి శంకర్, గ్రామ సర్పంచ్ మేడా జయలక్ష్మి, ఎంపీటీసీ నక్కా పార్వతి, జేసీఎస్ అధ్యక్షుడు టి.నరేష్, మహిళా అధ్యక్షురాలు నాగిపోగు దయామణి, సొసైటీ అధ్యక్షుడు గాలం అంజయ్య, ఉప సర్పంచ్ కాసా రాంబాబు, స్థానిక నేతలు బొమ్మిశెట్టి బ్రహ్మయ్య, మేడా శివదుర్గ, బద్రి సుబయ్య, నాగుబాబు ముసలయ్య, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు నమస్కరించి ఓట్లు అభ్యర్థిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి

సంక్షేమ పాలనకు ఓటెయ్యాలి

- ఎన్నికల ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి సతీమణి పానెం ఆదిలక్ష్మి



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి

అద్దంకి రూరల్: రాష్ట్రంలో సంక్షేమపాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సతీమణి పానెం ఆదిలక్ష్మి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని శంఖవరప్పాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. మంచిని పొందాలంటే జగనన్నను ఆశీర్వదించి మళ్లీ సీఎంను చేసుకోవాలన్నారు. అద్దంకిలో అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న హనిమిరెడ్డి మంచికి మారుపేరన్నారు. అలాగే పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌కు ఆశీర్వదించాలన్నారు. మహిళలను, అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరించారు. తొలత గ్రామానికి వచ్చిన ఆదిలక్ష్మికి మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ అవిశెన జ్యోతి, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు మంచినీటి సరఫరా నిలిపివేత

చీరాల అర్బన్: పట్టణంలోని దండుబాటలోని పంపింగ్ మెయిన్‌కు ఏర్పడిన లీకేజీ కారణంగా మరమ్మతుల నిమిత్తం ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాలలో మంచినీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని జాలమ్మ వాటర్ ట్యాంకు పరిధిలోని వైకుంఠపురం, విఠల్‌నగర్, బాయ్స్ హైస్కూల్‌లోని వాటర్ ట్యాంకు పరిధిలోని పాపరాజుతోట, బోస్‌నగర్, స్వర్ణ రోడ్, గొల్లపాలెంలోని వాటర్ ట్యాంకు పరిధిలో గంజిపాలెం, ఉడ్‌నగర్, గొల్లపాలెం, కారంచేడు వాటర్ ట్యాంకు పరిధిలో ఉజిలిపేట, హరిప్రసాద్‌నగర్ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా నిలిపివేశామన్నారు. సోమవారం యథావిధిగా మంచినీటి సరఫరా జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

బీసీలకు మేలు చేసింది సీఎం జగన్ మాత్రమే



అభ్యర్థి బాలాజీని కలిసిన రాజీనామా చేసిన నాగులపాలెం వలంటీర్‌లు



అసెంబ్లీ అభ్యర్థి బాలాజీని కలిసి మద్దతు తెలుపుతున్న బీసీ నాయకులు

- పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ

చినగంజాం: రాష్ట్రంలో బీసీలకు మేలు చేసింది జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. శనివారం రాత్రి ఆయన మండలంలోని పెదగంజాం పంచాయతీలోని కోడూరి వారిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు బీసీ నాయకులు ఆయనకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు సముచిత స్థానం కల్పించి వారికి అన్ని రంగాలలో ముఖ్యమంత్రి జగన్ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీ యల్లావుల తిరుపతిరావు ఆధ్వర్యంలో వారు ప్రచారం నిర్వహించారు. బీసీ నాయకుల బాలాజీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీసీ నాయకులు పాల్గొన్నారు.

యడం బాలాజీని కలిసిన వలంటీర్లు

పర్చూరు(చినగంజాం): మండలంలోని నాగులపాలెం గ్రామా సచివాలయానికి చెందిన 12 మంది, పోతుకట్ల గ్రామ సచివాలయానికి చెందిన మరో 12 మంది గ్రామ వలంటీర్‌లు వ్యక్తిగత కారణాలతో స్వచ్ఛందంగా శనివారం తమ రాజీనామాలను ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో పోతుకట్ల, నాగులపాలెం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే నాగులపాలెం గ్రామా సచివాలయానికి చెందిన 12 మంది వలంటీర్‌లు వ్యక్తిగత కారణాలతో తమ రాజీనామాలను ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డికి అందజేశారు. అనంతరం వలంటీర్లంతా చీరాలలో పర్చూరు వైఎస్సార్ సీపీ యడం బాలాజీని మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నాగులపాలెం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల సంక్షేమం

- మాజీ ఏఎంసీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ అభివాదం చేస్తున్న వైవీ భద్రారెడ్డి

మేదరమెట్ల: జగనన్న ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందాయని.. రానున్న ఎన్నికల్లో తిరిగి జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకొని ముఖ్యమంత్రిని చేసుకుందామని ఏఎంసీ మాజీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి అన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల పాత గుంటూరు రోడ్డు, పతుల కాలనీల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీకి వచ్చిన వైవీని కాలనీ వాసులు పూలమాలలు, శాలువాలతో సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వైవీ మాట్లాడుతూ దళారులు లేకుండా లంచాలు ఇవ్వకుండా పేదలకు అన్ని సంక్షేమ పథకాలను అందించడంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముందున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటుగా ప్రజల సంక్షేమానికి బహుత్తర పథకాలు అందించిన సీఎం జగనన్న మళ్లీ సీఎం అయితేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అద్దంకి వైఎస్సార్ సీపీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డితో పాటు బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌కు తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బీ ఎలీశమ్మ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు కోయి అంకారవు, యర్రం రత్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు జజ్జర ఆనందరావు, పేరం నాగలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు, వైవీ అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం



వైఎస్సార్ సీపీ ఎన్నికల మేనిఫెస్టో కాపీ అందుకుంటున్న అభ్యర్థి బాలాజీ



ఇంకొల్లులో మేనిఫెస్టో కార్యక్రమాన్ని తిలకిస్తున్న నాయకులు

- మేనిఫెస్టో ప్రసంగాన్ని బిగ్‌స్క్రీన్‌పై వీక్షించిన నాయకులు

పర్చూరు (చినగంజాం): వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల పట్ల సర్వత్రా హర్షం వ్యక్త అవుతోంది. పేద ప్రజలకు అమోద యోగ్యంగా ఉన్న మేనిపెస్టోను సీఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని మేనిఫెస్టో పత్రాలను ఇంకొల్లు మండలంలోని పావులూరు గ్రామానికి చెందిన పార్టీ యువ నాయకులు గాదె వీరబద్రిరెడ్డి, బట్టు అనిల్‌కుమార్, ముప్పవరపు వెంకటేష్‌లు పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ చీరాల క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మేనిఫెస్టో పట్ల బాలాజీ ఆనందం వ్యక్తం చేసి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనుకూలమైనదని అన్నారు. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ ఈఐదేళ్లలో ఏదైతే హామీలు ఇచ్చామో అవన్నీ పూర్తి చేసిన ఘనత వైఎస్సార్ సీపీదేనన్నారు. ప్రతిపక్ష మహాకూటమి హామీలు నెరవేరాలంటే బడ్జెట్ ఏ మాత్రం సరిపోవని ఎద్దేవా చేశారు. మేనిఫెస్టో విడుదల సందర్భాన్ని పురస్కరించుకొని ఇంకొల్లులోని లక్ష్మీప్రియాంక కళ్యాణ మండపంలో బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావుతో కలిసి మండల వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టో ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావుతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.